# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 19 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 12, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


భగవద్గీత, నాట్యశాస్త్రానికి

## అంతర్జాతీయ గుర్తింపు

యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌వెల్లడి



2



2

బెట్టింగ్ యాప్‌లపై

## త్వరలోనే నిషేధం

సమగ్రచట్టం తెస్తామన్న మంత్రి లోకేశ్



# హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్

- రేవంత్ జపాన్ పర్యటనలో భారీగా పెట్టుబడుల సాధన
- రూ. 10,500 కోట్లతో క్లస్టర్ ఏర్పాటు
- సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఒప్పందం

హైదరాబాద్ ఏప్రిల్ 18(నిఘా న్యూస్) జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ..మిగతా 2లో



మజ్లిస్ మతోన్మాదంపై...

# బీజేపీ ధర్మయుద్ధం

## కాంగ్రెస్, మజ్లిస్, బీఆర్‌ఎస్‌లది తెలంగాణను ముంచే ఎజెండా

- ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కుట్రలు
- మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ
- మజ్లిస్ పార్టీకి జీ హుజూర్ అంటున్న కాంగ్రెస్ బీఆర్‌ఎస్
- ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి, ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీ
- అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తున్న మజ్లిస్
- హైదరాబాద్ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్ ఏప్రిల్ 18(నిఘా న్యూస్) ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఎందుకు పోటీ-చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ-చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ..మిగతా 2లో



లిక్కర్ రెడ్డి వసూలు చేసిన డబ్బులు...

# ఎవరికి చేరాయో తెలియదు

## లిక్కర్ కేసులో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డే

మద్యం విక్రయాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు

లిక్కర్ స్కామ్ సిట్ విచారణలో విజయ సాయిరెడ్డి

విజయవాడ ఏప్రిల్ 18(నిఘా న్యూస్) గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నాటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు చేసి, కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. సిట్ బృందం దాదాపు మూడు గంటల పాటు ఆయన్ని విచారించింది. అనంతరం ఆయన విరీడియాతో మాట్లాడుతూ మద్యం అమ్మకాల విషయంలో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను. అన్ని ..మిగతా 2లో

మే 2న అమరావతికి

# ప్రధాని రాక

ముగ్గురు మంత్రులతో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు



అమరావతి ఏప్రిల్ 18(నిఘా న్యూస్) ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్న వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యటన ఏర్పాట్లకు సంబంధించి మంత్రులతో కమిటీలను ఏర్పాటుచేసిది. రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రధాని పర్యటన కొనసాగనుంది. భారత ప్రధాన మంత్రి రాజధాని పునఃనిర్మాణ పనులను ప్రారంభించబోతున్నారు .. ఇప్పటికే ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా.. ప్రధాని మోడీ ఏపీ పర్యటన ఏర్పాట్లకు సంబంధించి ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు దారీ చేసింది.. మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేష్, పయ్యావుల కేశవ్, సత్యకుమర్ యాదవ్, నాదెండ్ల మనోహర్.. కొల్లు రవీంద్ర సభ్యులుగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్ల పరిశీలన.. సభ జరిగే ప్రాంతంలో ఏర్పాట్లు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని కమిటీ నిర్ణయాలు తీసుకోనుంది. ఇప్పటికే ప్రధాని మోడీ పర్యటన కోసం నోడల్ ఆఫీసర్‌గా వీర పాండ్యన్‌ను నియమించింది. రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఇప్పటికే ఖరారైంది. మే 2వ తేదీన సాయంత్రం 4 గంటలకు రాజధాని ..మిగతా 2లో



# త్వరలో భూ భారతి టోల్ ఫ్రీ నెంబర్

భూ భారతి పైలెట్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

చట్టం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరుగుతుంది

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వెంకటాపురం / రామప్ప ఏప్రిల్ 18 (నిఘా న్యూస్) గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ -బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ..మిగతా 2లో

# గిరిజనులకు చెప్పులు కొనిచ్చిన పవన్

డిప్యూటి సీఎం పవన్ పెద్ద మనసు.. గిరిజనుల ముఖాల్లో చిరునవ్వులు

అమరావతి ఏప్రిల్ 18(నిఘా న్యూస్) డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పెదపాడు గ్రామస్థులందరికీ చెప్పులు పంపిణీ చేశారు. ఇటీవల అడవితల్లి బాట అనే కార్యక్రమంలో భాగంగా పవన్ ఆదివాసీ గ్రామం పెదపాడులో పర్యటించిన సమయంలో పాంగి మిథు అనే వృద్ధురాలు పవన్‌కళ్యాణ్ కోసం నడిచి వచ్చి స్వాగతం పలికారు. ఆ వృద్ధురాలితో పాటు గ్రామంలోని అనేక మంది మహిళలు చెప్పులు లేకుండా ఉన్నట్లు ఆయన గుర్తించారు. వారిని కనీసం ..మిగతా 2లో



ఎస్సీ రిజర్వేషన్లపై

# నోటిఫికేషన్ జారీ

ఆయా వర్గాలకు రిజర్వేషన్ల వర్తింపు





న్యాయ వ్యవస్థను ధ్వంసం చేసేందుకు

# బీజేపీ కుట్ర

సుప్రీం తీర్పును ఉపరాష్ట్రపతి ఆక్షేపించడం సరికాదు

ఫీజు రీయింబర్స్ ఆలస్యం ప్రభుత్వ క్రిమినల్ చర్యగా భావించాలి

గోశాలపై హైడ్రామా సృష్టించి భక్తుల మనో భావాలను దెబ్బతీయొద్దు

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ


# మజ్లిస్ మతోన్మాదంపై...
# బీజేపీ ధర్మయుద్ధం

మొదటి పేజీ తరువాయి...

ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడిరచాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని




కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీ-లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడ్కైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరు-కై-న రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిల్కెట్లు- కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు- వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు-బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు- సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు. సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

## భగవద్గీత, నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

### యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు

### కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 18(నిఘా న్యూస్) భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడిరచారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు, యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించుకున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటిని శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.





## బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిషేధం

### సమగ్రచట్టం తెస్తామన్న మంత్రి లోకేశ్

అమరావతి ఏప్రిల్ 18(నిఘా న్యూస్) బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామని మంత్రి లోకేష్ హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లపై లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితుల్కై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇట-వంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా చైతన్యం కావాల్సి ఉందన్నారు.

## మే 2న అమరావతికి ప్రధాని రాక

మొదటి పేజీ తరువాయి...

పనులను ప్రారంభించనున్నారు. ప్రధాని పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ క్రమంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు.

## ఎస్సీ రిజర్వేషన్లపై నోటిఫికేషన్ జారీ

### ఆయా వర్గాలకు రిజర్వేషన్ల వర్తింపు

అమరావతి ఏప్రిల్ 18(నిఘా న్యూస్) ఎస్సీ వర్గీకరణపై ఉపకులాలకు వర్తించే రిజర్వేషన్లను నిర్వచిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి గురువారం ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. తాజాగా రిజర్వేషన్ నిబంధనలు, మార్గదర్శకాలు విడుదల చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వస్తాయని పేర్కొంది. దీని ప్రకారం మొదటి గ్రూప్‌లో ఉన్న రెల్లి సహా 12 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. రెండో గ్రూప్‌లో మాదిగ సహా 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్, మూడో గ్రూప్‌లో మాల సహా 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఎస్సీ వర్గీకరణ కింద మొత్తం 15 శాతం రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వం నిబంధనలు జారీ చేసింది. మొత్తం 200 రోస్టర్ పాయింట్లను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మూడు కేటగిరిల్లోనూ మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక వేళ అర్హులు లేకుంటే తదుపరి నోటిఫికేషన్‌కు ఖాళీలను బదలాయిస్తామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## న్యాయ వ్యవస్థను... ధ్వంసం చేసేందుకు బీజేపీ కుట్ర



తిరుపతి ఏప్రిల్ 18 (నిఘా న్యూస్) తాను చేతులెత్తి జోడిస్తున్నా అని, టీటీడీ గోశాలను ఎవరూ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కోరారు. హైడ్రామా సృష్టించి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని, టీటీడీపై రాద్ధాంతం మానుకోండ న్నారు. రాజకీయ రాద్ధాంతం జరిగితే టీటీడీ ప్రతిష్ట దిగజారే అవకాశం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని, న్యాయవ్యవస్థను ధ్వంసం చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోందన్నారు. తిరుపతిలో టీటీడీ గోశాలలో ఆవుల మృతిపై వైసీపీ, కూటమి నేతల మధ్య రాజకీయ దుమారం రేగింది. ఈ వివాదంపై నారాయణ స్పందించారు. 'అందరికి చేతులెత్తి జోడిస్తున్నాను, గోశాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దు. హైడ్రామా సృష్టించి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు. టీటీడీపై రాద్ధాంతం మానుకోండి. రాజకీయ రాద్ధాంతం జరిగితే టీటీడీ ప్రతిష్ట దిగజారే అవకాశం ఉంది' అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. 'ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలను ఖండిస్తున్నా. న్యాయవ్యవస్థను ధ్వంసం చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోంది. ఆర్ఎస్ఎస్ వ్యక్తులను గవర్నర్‌లుగా చేసి రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్‌దే పెత్తనంలా మారింది. గవర్నర్‌ల నిర్ణయాలపై పలు రాష్ట్రాల సీఎంలు కోర్టును ఆశ్రయించారు. గవర్నర్ల నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. సుప్రీంకోర్టు తీర్పును ఉపరాష్ట్రపతి ఆక్షేపించడం సరైన పద్ధతి కాదు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఫీజు రీయింబర్స్ ఆలస్యం ప్రభుత్వ క్రిమినల్ చర్యగా భావించాలి. లక్షల మంది విద్యార్థుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.



## గిరిజనులకు చెప్పులు కొనిచ్చిన పవన్

మొదటి పేజీ తరువాయి...

చెప్పులు లేకండా చూసి చలించి పోయారు. గ్రామంలో ఎంత మంది జనాభా నివసిస్తున్నారని స్థానిక అధికారులను అడిగారు. ఆ గ్రామంలో దాదాపు 345 మంది నివసిస్తున్నారని తెలుసుకున్నారు. వెంటనే వారందకీ ఏ సైజు చెప్పులు సరిపోతాయో తెలుసుకోవాలని అధికారు లను ఆదేశించారు. తాజాగా గురువారం గ్రామంలోని అందరికీ డిప్యూటీ- సీఎం కార్యాలయ సిబ్బంది చెప్పులు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ నుంచి బహుమతి అందు కున్న తర్వాత గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు. డిప్యూటీ సీఎంకు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మా సమస్యలను పట్టించుకోలేదు. మా గ్రామాన్ని సైతం ఎవ్వరూ సందర్శించలేదు. మా గ్రామాన్ని సందర్శించి తమ ఇబ్బందులను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని ఓ గ్రామస్థుడు భావోద్వేగానికి గురయ్యాడు. తమ కోసం ఏకంగా ఉప ముఖ్యమంత్రే చెప్పులు పంపడంతో వాటిని ధరించి సంతోషం వ్యక్తం చేశారు.ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్‌తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు గురువారం ప్రతి ఇల్లు తిరుగుతూ వాటిని పంపిణీ చేశారు. తమ కష్టం తెలుసుకొని, చొరవ తీసుకొని తీర్చిన పవన్‌కల్యాణ్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.




## హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్

మొదటి పేజీ తరువాయి...

ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టుబడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ-డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25 వేల జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతుల్కైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిరదని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ- డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193 వేల మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.

## లిక్కర్ రెడ్డి వసూలు చేసిన డబ్బులు... ఎవరికి చేరాయో తెలియదు

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నలకూ రాజ్ కసిరెడ్డే సరైన జవాబులు చెప్తాడని చెప్పా. మొత్తం నాలుగు ప్రశ్నలు అడిగారు. నా సమాధానాలతో తృప్తి చెందారని భావిస్తున్నా. మరోసారి పిలిచినా వస్తానని సిట్ అధికారులకు చెప్పాను. రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి. జగన్ పక్కనున్న కోటరీ నాపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చింది. కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డాను. నా నెంబర్-2 స్థానం రెండువేల స్థానానికి పడిపోయింది. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి సిట్ అధికారులు తనను ప్రశ్నించినట్లు తెలిపారు. ఆ రెండు సమావేశాల్లో ఏం చర్చించారని, ఎవరెవరు పాల్గొన్నారని సిట్ అధికారులు అడిగారన్నారు. మొదటి సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని, విజయవాడలో జరిగిన రెండో సమావేశంలో లిక్కర్ పాలసీపై చర్చించామని సిట్ అధికారులకు చెప్పానన్నారు. ముడుపుల గురించి అడిగారు. నాకు తెలియదని చెప్పాను. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో నాకు తెలియదు. ఎవరికైనా సిఫారసు చేశారా అని అడిగారు. రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పాను. ఒకరికి రూ.60 కోట్లు, మరొకరికి రూ.40 కోట్లు ఇచ్చారని చెప్పా. రుణం మాత్రమే ఇప్పించాను. నిధుల వినియోగం గురించి తెలియదని చెప్పాను. వ్యవసాయం చేసుకుంటానన్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని అంటున్నారు. నేను ఎప్పుడూ ఎంపీ కావాలని అడగలేదు. రాజకీయాల్లోకి మళ్లీ రావాలంటే ఇతరుల అనుమతి అవసరం లేదు. ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మళ్లీ రీ ఎంట్రీ- ఇస్తా. వారి న్యూస్ ఛానల్‌లో నాపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మద్యం స్కామ్‌లో బిగ్‌బాస్ ఎవరో రాజ్ కసిరెడ్డిని అడగాలని విజయసాయిరెడ్డి అన్నారు.

## త్వరలో భూ భారతి టోల్ ఫ్రీ నెంబర్

మొదటి పేజీ తరువాయి...

పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలసి భూ భారతి పైలెట్ ప్రాజెక్టును మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తామని తెలిపారు.ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని అన్నారు.గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళా ఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చామని పేర్కొన్నారు.భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం,



సిసిఎల్ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు. అంతేకాకుండా 2020 ధరణి చట్టంలో సాదా బైనామ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందని,గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తులో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని ఆయన తెలిపారు.రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అన్నారు.రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ భూభారతితో రైతులకు న్యాయం జరుగుతుందని,రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు.తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని అన్నారు.గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి, అధికారులు,రైతులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఎలిగండ్ల గ్రామ స్టేజి దాటిన తర్వాత హైదరాబాద్ నుంచి రాయ్ చూర్ కు పైపు లోడుతో వెళుతున్న లారీ వెనక టైర్ పేలడంతో లారీ పల్టీ కొట్టడం జరిగింది. గాయాల పాలైన లారీ వేగం తక్కువగా ఉండటం వలన ప్రాణనష్టం కలుగలేదని ప్రజలు తెలియజేశారు.

*-నారాయణపేట ఏప్రిల్18 (నిఘా న్యూస్):*

## మనవాళి రక్షణకు ఏసుప్రభు సిలువ వేయబడ్డారు

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మనవాళి రక్షణ కోసం ఏసుప్రభు సిలువ వేయబడ్డారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ లో ఉన్న హెూలీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో గుడ్ ఫ్రై డే వేడుకలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఏసుక్రీస్తు ప్రభువు సిలువ వేయబడిన దినముగా శుభ శుక్రవారముగా క్రైస్తవులు ఈ పండుగను జరుపుకుంటారని, ఏసుప్రభువు చూపిన దయ, ప్రేమ, కరుణలను అందరూ పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మారుతి నగర్ కౌన్సిలర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మహేశ్వరం సీఐ

### బాధితులకు నిత్యావసర సరుకులు నగదు సాయం అందజేత



**మహేశ్వరం, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ప్రమాదానికి గురైన కుటుంబానికి చేయూత నిచ్చి మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్ మానవత్వం చాటుకున్నారు. మహేశ్వరం మండలం మన్సాన్పల్లి గ్రామంలో బైరమోని శేఖర్, లక్ష్మమ్మ దంపతులిద్దరికీ గత సంవత్సరం డిసెంబర్ 13న శంషాబాద్ మండలం గొల్లపల్లి దగ్గర యాక్సిడెంట్ లో భార్యాభర్తలు ఇద్దరీ కాళ్లు విరిగాయి. ఈ పరిస్థితులలో కుటుంబం గడవడానికి వారు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ తరుణంలో వారికి ముగ్గురు కుమారులు. మహేశ్వరంలో దుకాణాలలో పని చేస్తాను, మాకు తిండికి లేక ఇబ్బందిగా ఉంది అని దుకాణాలలో తిరుగుతున్నాడు. ఈ తరుణంలో షాపు యజమానులు పోలీసు వారు చెబితే పనిలో పెట్టుకుంటామని వారు చెప్పటంతో ఇద్దరు పిల్లలు మహేశ్వరం సిఐని కలవడం జరిగింది. స్పందించిన సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్ మానవత దృక్పథంతో స్పందించి వాళ్లు నివాసముంటున్న మనసాన్పల్లి లో ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి తినడానికి బియ్యం, సరుకులు, రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## బేర్ శబ్బా చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



**చిలుకానగర్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ ఆదర్శనగర్ లో గల బేర్ శబ్బా చర్చ్ లో పాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఏసుక్రీస్తు ఆశీర్వచనాలు పొందిన రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మనుషుల పాప వియోచన కోసం ఏసుక్రీస్తు శిలువపై త్యాగం చేసిన పవిత్రమైన రోజని ఆయన తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత గౌరిగె మల్లేష్ తోపాటు బేర్ శబ్బా చర్చ్ సభ్యులు కరిపే సంతోష్, పిల్లి నాగరాజు, పల్లె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**హబ్సిగూడ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈ నెల 19వ తేదీ శనివారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో 11 కె.వి.స్నేహపురి ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అప్పిగూడ విద్యుత్ శాఖ ఏఈ.వి.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో స్నేహపురి కాలనీ శ్రీనగర్ కాలనీ భవాని నగర్ రోడ్ నెంబర్ 3, 4, 5 (పార్ట్), పి.టి.కాలనీ, నాచారం మెయిన్ రోడ్డు నుండి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, మజీద్ వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

# పీర్జాదిగూడలో ఛలో వరంగల్ పోస్టర్ విడుదల

- బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం
- మాజీ మంత్రి మల్లారెడ్డి,మాజీ మేయర్ వెంకట్ రెడ్డి పిలుపు




**మేడిపల్లి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న వేడుకలకు సంబందించిన వాల్ పోస్టర్స్‌ను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 నెలల నుంచి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది. కాంగ్రెస్ వచ్చింది నీళ్లు బంద్ అయినాయి. కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది. కాంగ్రెస్ వచ్చింది రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయిందంటూ ఏద్దెవా చేశారు. కేసిఆర్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్, మాయమాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడు మళ్ళీ కెసిఆర్, కేటీఆరే కావాలంటున్నారని, ఈనెల 27న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల లేతాకుల రఘుపతి రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, వెంకట్, యాసారం మహేష్, జోగిరెడ్డి, శంకర్, రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నేతలు



**రామంతాపూర్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, సుర్వి మురళి గౌడ్ ల ఆధ్వర్యంలో ఈడి సోనియా రాహుల్ గాంధీ లపై చార్జి సీట్ లో పేరు నమోదు చేయడం నిరసిస్తూ శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ ను దహనం చేసిన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, ఏఎస్ రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, బౌరంపేట కృష్ణ, బొజ్జ రాఘవ రెడ్డి, ఐకాన్ మోహన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మాజీ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్, జిల్లా ఎస్ సి.సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పి కోటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి,పబ్బు గణేష్, బెజ్జం యాదగిరి, కిషన్ నాయక్, బాల నరసింహ, కుందనపల్లి నరసింహ, ప్రకాష్, రాజేష్, వాసు, సతీష్, సింగం కిరణ్, మురళి, సాయి ముదిరాజ్, పూస మల్లికార్జున్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు



### చర్చిలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం

### జె.జెడ్.పి.హెచ్ పాస్టర్ మోహన్

**చంద్రగిరి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** పాకాల మండలం గాదంకి పంచాయతీలో జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు జె.జెడ్.పి.హెచ్ పాస్టర్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆంతోనీస్ చర్చిలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని చర్చలలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గాదంకి జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చి పాస్టర్ మోహన్ మాట్లాడుతూ యేసు సిలువ వేయబడిన రోజును గుర్తు చేసుకునేందుకు గుడ్ ఫ్రైడే జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ రోజున యేసుకు సిలువ వేయబడ్డాడని క్రైస్తవుల నమ్మకం అని అన్నారు. శిలువ వేయబడిన మూడు రోజుల తర్వాత యేసు పునరుత్థానం ఈస్టర్‌గా జరుపుకుంటారని తెలియజేశారు. క్రైస్తవ మతంలో యేసు మరణించిన రోజు,ఆయన ప్రపంచంలోని పాపాలను తనతో పాటు మోసుకున్నాడని, ఆయన త్యాగం కారణంగా ప్రజలు విముక్తి పొందారని,మరణానంతరం స్వర్గానికి చేరుకోగలరని నమ్ముతారు. యేసు శిలువ వేయడం, మరణం ఆయన త్యాగం,మానవులు చేసిన అన్ని పాపాలకు క్షమాపణను సూచిస్తుంది. గుడ్ ఫ్రైడే అనేది క్రైస్తవుల పండుగ,యేసు సిలువ వేయబడిన మరణాన్ని గుర్తుచేసుకుంటూ జరుపుకుంటారు. గుడ్ ఫ్రైడే క్రీస్తును శిలువ వెయ్యటం,కల్వరి వద్ద అతని మరణం, జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవ మత విశ్వాసకులకు ఒక ప్రతీక. కార్యక్రమంలో హరికృష్ణ,సుబ్రమణ్య రెడ్డి,ప్రభు తేజ,వంశీ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్



**షాద్ నగర్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ సామాజికవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ తరఫున ఆయనకు ఈ గౌరవం కలిగింది. భాగ్యనగరంలోని నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలోనీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏషియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ,స్ఫూర్తి అకాడమీ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ద్వారా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. లైన్స్ క్లబ్, నేషనల్ హ్యూమన్ రైట్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కన్స్యూమర్ ఫోరం ద్వారా సామాజిక సేవ, వైద్య సేవలు యువత అభివృద్ధి వంటి విభాగాల్లో డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించామని నిర్వాహకులు తెలిపారు. కరోనా సంక్షోభ సమయంలోనూ పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వెంకన్న బాబు సేవలు ప్రశంసనీయం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వెంకన్న బాబు సేవా దృక్పథం, ప్రజల పట్ల నిబద్ధత, విలువలతో కూడిన జీవనశైలి ఆయనను ఈ గౌరవానికి అర్హుడిగా చేశాయని పేర్కొన్నారు. డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు స్పందిస్తూ ఇన్నేళ్లుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ రూపంలో గుర్తింపు రావడం సంతోషంగా ఉంది అని,ప్రతి ఒక్కరూ తమ తమ స్థాయిలో సామాజిక బాధ్యతను పంచుకుంటూ పని చేస్తే సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన యూనివర్సిటీకి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హబ్సిగూడలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ




**హబ్సిగూడ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ టీవీ. స్టూడియో, పి.ఎస్.కాలనీ, గణేష్ నగర్ లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ని అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల తో డివిజన్ కోఆర్డినేటర్ పసునూరి ప్రకాశ్ రెడ్డి నేతృత్వంలో రాజ్యాంగ పరిక్షణ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ టీవీ. స్టూడియో, పి. ఎస్ కాలనీ, గణేష్ నగర్ కాలనీ లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లోహబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల శ్రవణ్ రెడ్డి, మురళీ కృష్ణ ముదిరాజ్, చింతల బాబు, ఉపేందర్ రెడ్డి,శ్రీనివాస్ చారీ, కిషోర్,మల్లు నాయక్, గంగ, సొలొమాన్,జావీద్,రాజు అన, వాసు నాయక్, సంపత్,సురేష్, రఘు, సీదులు, సబ్బీర్, ముస్తఫా, చైతన్య, లక్ష్మి, సంధ్య, సంజీవ్, నర్సింగ్ రావు, కిరణ్, బాబీ, చోట, శ్రీకాంత్ అఖిల్,అస్లాం, ఇర్ఫాన్, భాస్కర్, సాయి, ఖలింమ్,రాము,లలితా,సురేఖ, జానకి, హసీనా, కమ్లి, సునీత లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ లో విహారిక కాలనీ రోడ్ నెంబర్ 3 లో టైరోకేర్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి రవీందర్ ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవి రమణారెడ్డి, దంతురు వెంకటేష్ గౌడ్, మహేశ్వరం సందీప్ నేత, యూత్ నాయకులు బత్తి సుమిత్ పాల్ రెడ్డి, సత్యంచారి, సత్యపాల్ రెడ్డి, గిరి, డయాగ్నొస్టిక్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

*-పీర్జాదిగూడ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):*

## ఉప్పల్ లో నాగరాజు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**ఉప్పల్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ సబ్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మజ్జిగ, మంచి నీటిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీవ్ర ఎండల కారణంగా ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని సూచించారు. ఉప్పల్ సబ్ స్టేషన్ ముందు బస్ స్టాప్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పిల్లి నాగరాజును ఈ సందర్భంగా అభినందించారు.

## పాస్టర్లకు గౌరవ వేతనం అందించిన చంద్రబాబు

### కృతజ్ఞతలు తెలిపిన గాదంకి జాషువా సీయోను చర్చి పాస్టర్ మోహన్





**చంద్రగిరి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** గాదంకి జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చిలో రాష్ట్రంలో ఉన్న పాస్టర్‌లకు నెలకు గౌరవ వేతనం ఐదువేల రూపాయలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గాదంకి జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చి పాస్టర్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8,427 మంది పాస్టర్లకు నెలకు ఐదు వేల రూపాయలు చొప్పున గౌరవ వేతనం విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి,మంత్రి నారా లోకేష్ బాబుకి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి,ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. 2024 మే నుంచి నవంబర్ వరకు గౌరవ వేతనం విడుదల చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. 7 నెలలకు గాను ఒకొక్క పాస్టరుకు రూ. 35 వేల చొప్పున లబ్ధి చేకూరుతుందని పెడుతున్నారు. యువగళం పాదయాత్రలో పాస్టర్లతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో గౌరవ వేతనం అందిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు.

## తిలక్ నగర్ లో అగ్ని ప్రమాదం



**కాచిగూడ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** తిలక్ నగర్ చౌరస్తాకు సమీపంలోని డైమండ్ బెడ్ వర్క్ షాపులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగింది. దుకాణం లోపల ఉన్న దూది మొత్తం కాలిపోయి పొగలు వ్యాపించాయి. విషయం తెలుసుకున్న కాచిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేసుకొని ఫైర్ ఇంజన్ ను రప్పించారు. మంటలను ఆర్పడం జరిగింది. ఇదే షాపులో గతంలో కూడా అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఇమ్రాన్ అనే వ్యక్తి గత 20 సంవత్సరాలుగా ఈ షాపును నడిపిస్తున్నాడు. ఎంత నష్టం జరిగిందో వివరాలు తెలియ రాలేదు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు




**అంబర్ పేట్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** లైన్ ఏబి స్విచ్‌లు, డీటీఆర్ ఏబి స్విచ్‌లు, జంపర్స్ రెక్టిఫికేషన్ అండ్ మెయింటెనెన్స్, క్యాపిటల్, డీసీడబ్ల్యూ పనుల దృష్ట్యా ఈనెల 19వ తేదీన పలు ప్రాంతాలలో కరెంటు సరఫరా లో అంతరాయం ఉంటుందని సిబిడి, ఏడిఈ జి. నాగేశ్వరరావు తెలిపారు. ఏఏ ప్రాంతాలలో ఏ సమయంలో కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందో వాటి వివరాలను తెలియజేశారు.

## కూచిపూడిలో ఘనంగా గుడ్ ఫ్రైడే సిలువ మార్గం





**కూచిపూడి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం, కూచిపూడి లోని ఆర్.సి.ఎం.చర్చ్, ఫాదర్ పులపాక జాకబ్ ప్రసాద్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకొలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూచిపూడి, పెదపూడి పురవీధులలో బహిరంగ సిలువ మార్గము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఫాదర్ జాకబ్ ప్రసాద్ మాట్లాడుతూ సమస్త జనులు చేసిన పాపాలకై సిలువపై తన రక్తమును చిందించి పాపాలను కడిగి వేయుటకు ఏసుక్రీస్తు సిలువలో మరణించెను. ఏసుక్రీస్తు త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే యేసు తన ప్రాణాలను త్యాగం చేసిన రోజుగా పిలవ బడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు, ఉపదేశి మాస్టారులు, సంఘస్తులు, గ్రామస్తులు, మొదలగువారు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మను దహనం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**అంబర్ పేట్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబర్ పేట నియోజకవర్గం బిజెపి ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. శుక్రవారం తిలక్ నగర్ చౌరస్తాలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ తాను చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్, కార్పొరేటర్ వై. అమృత, పార్టీ నాయకులు వనం రమేష్, నందకిషోర్ యాదవ్, వినోద్ యాదవ్, శ్యామ్ రాజు, మధు యాదవ్, యశ్వంత్, ఎం.బి.కిషోర్, ప్రశాంత్ జోషి, బల్వీర్, మైలారం రాజు, నాగభూషణ చారి, మనోజ్ యాదవ్, లక్ష్మణ్, ప్రవీణ్, భాస్కర్ యాదవ్, క్షీర్ సాగర్, అరవింద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ 108 అంబులెన్స్‌లో మహిళా ప్రసవం

### మహిళకి పురుడు పోసిన ఉప్పల్ 108 అంబులెన్స్ సిబ్బంది



**ఉప్పల్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మేడిపల్లిలో నివాస ఉంటున్న లక్ష్మిన్ యాదవ్ భర్త మహేష్ యాదవ్ గర్భవతి అయిన ఆమె పురుటి నొప్పులు రావడంతో ఇబ్బంది పడుతూ 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఉప్పల్ 108 సిబ్బంది హుటాహుటిన మేడిపల్లికి వెళ్లి గాంధీ హాస్పిటల్ కి తీసుకొని వెళు తుండగా, ఉప్పల్ దగ్గరలో ఆమెకి పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ లోనే ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది, తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. తల్లి బిడ్డను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాయిన్ చేయడం జరిగింది. 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నాగరాజు, పైలట్ ఉపేందర్ హాస్పిటల్లో చేర్పించారు.

## ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్



**పెబ్బేరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభకు సంబంధించిన ఛలో వరంగల్ పోస్టర్‌ను శుక్రవారం పెబ్బేరు పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్ మాట్లాడుతూ చారిత్రాత్మక రజతోత్సవ సభకు ప్రజలంతా పెబ్బేరు మండలం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేండ్ల కేసీఆర్ పాలనలో మన రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన ఇంటి పార్టీని కాపాడుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు సత్యరెడ్డి,మాధవరెడ్డి,గుడిసె మొగులన్న, కిషోర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, గిరి, వీరస్వామి, కొండల్, మన్యం,పరుష రామ్,నాగరాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వయసు పైబడిన వారిలో మోకాళ్ళ నొప్పులు సహజం

### కీళ్ల, ఎముకల వైద్య నిపుణులు డా. హుమేర నౌశీన్



**హైదరాబాద్ ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** వయసు పైబడిన వారిలో మోకాళ్ల నొప్పులు రావడం సహజమని కీళ్ల, ఎముకల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హుమేర నౌశీన్ వెల్లడించారు. అయితే మారుతున్న జీవనశైలితో యువకులు, మధ్య వయసులో వారికి సైతం మోకాళ్ల నొప్పులు రావడం బాధాకరమైన విషయమని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి. శ్రీనివాస్ రావ్ ఆధ్వర్యంలో తనతో పాటు వివిధ వైద్య నిపుణులు వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. మోకాళ్ల నొప్పులకు కారణాలు తెలిపారు. వయసు పెరిగే కొద్దీ మోకాళ్ల కీళ్ల మధ్యన ఉండే జిగురు లాంటి పదార్థం అరిగిపోవడం ప్రధాన కారణమని తెలిపారు. ఎముకకు ఎముక రాపిడి కావడం వలన నొప్పులు అధికమవుతాయని వివరించారు. అయితే ప్రస్తుతం అధిక బరువు ఉన్న వారిలో ఈ సమస్య అధికంగా కనబడుతుందని పేర్కొన్నారు. అధికంగా బరువు పని చేసే వారిలో, కాల్షియం లోపం ఉన్న ప్రజలలో అని కారణాలతో పాటు లక్షణాలు తెలిపారు. నిద్ర లేచే సమయంలో మోకాళ్ల నొప్పులు బాధను కలిగిస్తాయని తెలిపారు. నడవడం ఇబ్బందికరంగా ఉంటుందని, మెట్లు ఎక్కడం కష్టంగా మారుతుందని తెలిపారు. మోకాళ్లలో ఒక రకమైన శబ్దం వస్తుందని లక్షణాలు వెల్లడించారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు తెలిపారు. అధిక బరువు ఉన్నవారు బరువును తగ్గించుకోవడం శ్రేయస్కరమని హితవు పలికారు. బరువు తగ్గడం వలన మోకాళ్లపై ఒత్తిడి తగ్గుతుందని స్పష్టంగా వివరించారు. అధిక సమయం ఒకే ఆసనంలో కూర్చోవడం, ఒకే స్థానంలో నిలబడి పనిచేయడం వంటివి చేయకూడదని సూచించారు. రోజు క్రమం తప్పకుండా 30 నిమిషాల పాటు వ్యాయామం తప్పనిసరి అన్నారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే కీళ్ల, ఎముకల వైద్య నిపుణులను సంప్రదిస్తే డాక్టర్లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కాల్షియం మాత్రలు, విటమిన్ మాత్రలు, తగిన ఔషధాలు అందించడం జరుగుతుందని వివరించారు. సమస్య ముదిరిన వారికి ఎక్స్ రే తీయించి మోకాళ్ళ మార్పిడి చేయడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# మండుటెండల్లో పనిచేస్తున్న.. కూలీలకు డబ్బులు ఇవ్వరా..?

- ఉపాధి కూలీలకు పనుల వద్ద కనిస సౌకర్యాలు కల్పించాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**వరంగల్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** దామెర మండలం ల్యాదేళ్ళ గ్రామంలోని చేరువులో ఫిష్ బండ్ పనిచేస్తున్న ఉపాది హామీ కూలీలకు నెల రోజులు కావస్తున్న నేటికి కూలీ వేతనాలు అందించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం దామెర మండలం ల్యాదేళ్ళ గ్రామంలో చెరువులో ఫిష్ బండ్ చేస్తున్న కూలీలతో పని వద్ద మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తో కూలీలు మాట్లాడుతూ కూలీ చేసిన డబ్బులు మాకు నెల రోజులైన రాలేదని,మేము ఏట్లా బ్రతకాలని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండల్లో కూలీలు పనిచేస్తున్న కూలీలకు పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కూలీలకు పెడింగ్ వేతనాలు అందించి కూలీల హక్కులను కాపాడలని దళిత బహుజన ఫ్రంట్ చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. క్షేత్ర సహాయకులకు వేతనాలు చెల్లించాలి. స్థానికంగా గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పిస్తున్న ఫిల్డ్ అసిస్టెంట్ లకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వెంటనే ఫిల్డ్ అసిస్టెంట్ లకు,ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులకు వేతనాలు అందించాలని జిల్లా కలెక్టర్ ను, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



**నారాయణపేట, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ఎస్ ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజలకు, సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్ కి వచ్చి పోయేటప్పుడు ఏమరపాటుగా ఉంటే మనకు తెలియకుండానే దొంగతనాలు చేస్తున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఇంట్లో పెద్ద పెద్దవాళ్లకు పిల్లలకు చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. కాబట్టి వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

# సోనియా రాహుల్ పై కేసులను ఉపసంహా రించు కోవాలి



### సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ కుమార్

**సిద్దిపేట, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పైన, లోక్ సభ ప్రధానా ప్రతిపక్ష నేత, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్ర పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టి పి సి సి ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు ప్రీతంల ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించి, ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఈ సందర్బంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రశ్నినిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించు కోవడంతో పాటు సోనియా, రాహుల్ గాంధీ కుటుంబానికి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సోనియా రాహుల్ గాంధీలు దేశ ప్రజల కోసం పాటుపాడుతారు కనుకే ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, దాస అంజయ్య, మార్క సతీష్ గౌడ్, పుట్ల ఏసు, కొత్తూరు నరహరి, కోదాది రమేష్, పొన్నాల రాజేష్, ముత్యాల యాదగిరి, బొడ్డు బాలరాజు, బయ్యారం యాదగిరి,పుట్ల ప్రసాద్, ఐ ఎన్ టి యూ సి నాయకులు రవీందర్ గౌడ్, బాలరాజు, కనకయ్య, రామస్వామి, సామెల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలను రిమాండ్ కు తరలించిన సీఐ మొగిలి



**ముస్తాబాద్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఫిబ్రవరి నెలలో దొంగతననానికి పాల్పడిన ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ మొగిలి తెలిపారు. వారి వివరాల ప్రకారం ఫిబ్రవరి నెలలో శుభోధయ సమైక్య సంఘం అధ్యక్షురాలు దేవిక అనే మహిళ ఐచర్ ట్రాక్టర్ తో పాటు కాజా కుట్టు మిషన్ చోరీకి గురైందని ఫిర్యాదు చేసింది. ఎస్సై గణేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా సీఐ సాంకేతిక పరిజ్ఞానంతో నమ్మదగిన సమాచారం మేరకు ముస్తాబాద్ కు చెందిన షాదుల్,నరేందర్ రెడ్డి, సిద్దిపేటకు చెందిన సమీర్ లను నిందితులుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం తెలిసింది.వారి వద్ద ఒక ఐచర్ ట్రాక్టర్ తో పాటు ఓ కాజా కుట్టు మిషన్ స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి ఉపయోగించిన ఒక ద్విచక్ర వాహనం కారు మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసి పై ముగ్గురిని రిమాండ్ కు తరలించామని సీఐ తెలిపారు. వీరికి సహకరించిన రావూరుకుల గ్రామానికి చెందిన మల్లేశం పరారీలో ఉన్నట్లు తెలిపారు. పై ముగ్గురు నిందితులు జల్సా లకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు ముస్తాబాద్ ఎస్సై గణేష్ పోలీస్ సిబ్బంది, బాల్ నర్సయ్య, చంద్రశేఖర్, ఖాసీం, రాజశేఖర్ లను సిఐ అభినందించారు.

## కాచిగూడ ఏసీపీ గా బాల గంగిరెడ్డి



**కాచిగూడ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** కాచిగూడ డివిజన్ ఎసిపిగా బాల గంగిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన అంబర్ పేట పోలీస్ స్టేషన్ డిఐగా పనిచేశారు. పలు పోలీస్ స్టేషన్లలో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. గతంలో ఈయన సుల్తాన్ బజార్ ఏసిపి గా కూడా పనిచేశారు.

## మామిడిపల్లిలో జై సంవిధాన్ యాత్ర



**బాలాపూర్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమానికి మాజీ మేయర్ చిగురింత పారిజాత హాజరై నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ పారిజాత మాట్లాడుతూ రాజ్యాంగం మన హక్కులను కాపాడే శక్తివంతమైన ఆయుధమని, అందరూ దానిని గౌరవిస్తూ ప్రజల్లో సామాజిక స్పృహ పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆదిలా జంగయ్య, లాల్ సతీష్ గౌడ్, బి.కుమార్, ఎస్.విజయ్, పి.భాస్కర్, తిరుమలేష్, నరేష్, నరేందర్, రాము, సతీష్, బాలకృష్ణ, రుక్కమ్మ, కృష్ణ, లాల్ విజయ్, చెన్నయ్య, మంజుల, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**వలిగొండ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెరుకు సత్యనారాయణ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 60 వేల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ మచ్చగిరిగుట్ట డైరెక్టర్ ఈతప రాములు పోలేపల్లి బాలకృష్ణ ఎల్లస్వామి రమేష్ సత్యనారాయణ రెడ్డి శంకరయ్య బిక్షపతి మల్లేశం నరసింహ స్వామి రాచమల్ల స్వామి నరసింహ పరమేష్ లక్ష్మీనారాయణ మల్లారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నేతలు



**భువనగిరి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** భువనగిరి పట్టణ కేంద్రంలో వలిగొండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు బల్గూరి నరేష్ రెడ్డి–కీర్తన వివాహానికి వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, రాపోలు సుదర్శన్, బొడిగే సుదర్శన్ గౌడ్, మారగోని శ్రీనివాస్ గౌడ్, బాలగొని హనుమంత్ గౌడ్, దంతూరి లక్ష్మయ్య, రెబ్బ కుమారస్వామి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇల్లందులో ముస్లింల మానవ హారం

### వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్



**ఇల్లందు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణములో ఉన్న అన్ని మసీదుల్లో శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు అందరూ మానవహారముగా ఏర్పడి నల్ల బ్యాడ్జీలు ధరించి మసీదుల వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పట్టణంలో మానవహారం నిర్వహించారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ముస్లిం మత పెద్దలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**పెబ్బేరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ సంఘటన పెబ్బేరు బైపాస్ పరిధిలో చోటు చేసుకుంది. పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణానికి చెందిన ఎల్లస్వామి(35) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఎల్లస్వామి తన పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా గురువారం రాత్రి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎల్లస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

## బిఆర్ఎస్ సభకు భారీగా తరలిరండి

### అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు



**అంబర్ పేట, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ఈ నెల 27వ తేదిన హన్మకొండ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చే విజయవంతం చేయాలని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పిలుపు నిచ్చారు. అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధార్ధ ముదిరాజ్ అధ్యక్షతన న్యూ పటేల్ నగర్ ఎస్విఆర్ ఫంక్షన్ హాల్ లో డివిజన్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు అంబర్ పేట డివిజన్ నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ మాట్లాడుతూ సమావేశానికి విచ్చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి



**రామన్నపేట, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** రామన్నపేట మండలం డ్రగ్స్,గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ లపై యువతను చైతన్య పరుస్తూ డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర 20వ తేదీ ఆదివారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో ముగుస్తుందని ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ నాయకులు స్థానిక ఎస్సై మల్లయ్య చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్, మండల అధ్యక్షులు శానగొండ రామచంద్రం,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల ఐలయ్య, చెన్నోజు వినయ్ చారి, గంటపాక శివ, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ చర్చిలో గుడ్ ఫ్రైడే ఆరాధన

### భారీగా పాల్గొన్న విశ్వాసులు చిన్నారులు



**తూప్రాన్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే శుభ శుక్రవారపు ఆరాధన పాస్టరేట్ ప్రెస్ బీటర్ ఇంచార్జ్ రెవరెండ్ పి. వసంత్ కుమార్ నేతృత్వంలో ఘనంగా కొనసాగింది. ముఖ్యంగా ఏసుక్రీస్తు ప్రభువుల వారు శుభ శుక్రవారం సిలువలో తను పలికిన ఏడు అమూల్యమైన మాటలను ఒక్కొక్కరిగా పూర్తి సందేశాన్ని వివరిస్తూ విజయవంతం చేశారు. చివరగా రెవరెండ్ పి వసంత్ కుమార్ ఏసుక్రీస్తు ప్రభులవారి అమూల్యమైన సందేశాన్ని విశ్వాసులకు అందిస్తూ ఏసుక్రీస్తు ఈ లోకమునకు ఏ కార్యము నిమిత్తము వచ్చియున్నాడో అది దేవుని నామములో సంపూర్తి చేసియున్నాడని తెలిపారు. అంతేకాకుండా లోక రక్షకుడైన యేసుక్రీస్తు పాప పరిహారార్ధ బలిగా తండ్రైన దేవునికి రుణాన్ని చెల్లించాడని ఆయన పోలిన జీవిత సరళిని ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఇందులో అమ్మగారు వీణవసంత కుమార్, సెక్రెటరీ బెన్నీ, సీనియర్ నాయకులు సంతోషయ్య, కమిటీ సభ్యులు సర్గల స్వామి, ఉమెన్ సెక్రెటరీ కిరన్మాయి ప్రవీణ్, స్టువర్డ్ దేవయ్య, దేవదానం, స్టువర్డ్ జానీ, విశ్వాసమ్మ, రాజు, మహిళలు, చిన్నారులు పాల్గొని విజయవంతం చేశారు.

## వరంగల్ సభను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి



**తూప్రాన్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వెంకటయ్ పల్లి దేవత ఫంక్షన్ హాల్ లో ఈనెల 27న వరంగల్ లో జరగబోవు బిఆర్ఎస్ మహాసభ ఏర్పాటు కార్యక్రమాలను కొనసాగించే క్రమంలో తూప్రాన్ మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, తూప్రాన్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాబుల్ రెడ్డి నేతృత్వంలో సన్నాహక సమావేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తోపాటు మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి హాజరైనారు. మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ జెడ్పిటిసి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు. జరగబోయే భారీ బహిరంగ సభకు అశేష జనవాహిని తరలించాలని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త అంకుటిత దీక్షతో మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఇందులో బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉద్యమకారుల పేరు నమోదును ప్రారంభించిన మాజీ ఎంపీపీ



**వలిగొండ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల పేరు నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ పేరు నమోదు చేసుకున్నారు. ఉద్యమకారుల ఉద్యమకారుల ఫోరానికిసిపిఐ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, గీత పనివారాల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పలుసం స్వామి, చేనేత సహకార సంఘం నాయకుడు వలిగొండ పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, సాయి తదితరులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ వలిగొండ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ , చిలుగూరి సత్తిరెడ్డి, దంతూరి సత్తయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,సీలోజు శ్రీరాములు, కొత్త రామచంద్ర బిజెపి నాయకులు, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, కళాకారుల జిల్లా అధ్యక్షులు మల్లం వెంకటేశం, కదిరేని స్వామి,కన్నెకంటి శ్రీనివాస్ చారి,ఐటిపాముల పుష్ప, ఎక్కలదేవి శ్రీనివాస్, ఎదురు గట్ల యాదగిరి, సందయ్య, చిన్న యాదగిరి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో సుమారు 70 మంది ఉద్యమకారులు తమకున్న ఆధారాలతో నమోదు చేసుకున్నారు.

## రంగంపేటలో రోడ్డు పనులకు భూమి పూజ

### వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని



**వరంగల్. ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ 11 వ డివిజన్ లో ఎం.పి.ల్యాడ్ నిధులతో 15 లక్షల రూపాయలతో రంగంపేట సిసి రోడ్డు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ ఎం.పి.కడియం కావ్యతో కలిసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం సైడ్ డ్రైన్ న నిర్మాణం చేపడుతామని అన్నారు అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో సాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్ స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ నాయకులు మహమ్మద్ సమద్ సయ్యద్ అజ్గర్ మాడిశెట్టి రాజ్ కుమార్ గద్దల శివ ప్రసాద్ గన్నారపు కమల్ రమేష్ క్రాంతి పవన్ నాగరాజు మాలతి సుభద్ర మహేష్ నిర్మల ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు చెల్లించండి




**కోరుకొండ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఆకలితో అలమటిస్తున్న ఉపాధి హామీ కూలీలు కు మూడు నెలల పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే కూటమి ప్రభుత్వం చెల్లించాలి అని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ నాయుడు డిమాండ్. కోరుకొండ మండలం కాపవరంలో ఉపాధి హామీ కూలీల జనరల్ బాడీ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అధికారం ఇస్తే అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ల అభివృద్ధి జపం,అమరావతి తారక మంత్రంపై కేంద్రీకరణ చేస్తున్నాడని, ఉపాధి, సంక్షేమ పథకాలు అమలు జరగక ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పది నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పుచేసి సంక్షేమ పథకాల హామీల అమలు కోసం ఈ అప్పులు ఖర్చు చేయలేదు. నేడు సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తానని అల్లావుద్దీన్ అద్భుత దీపం చూపించి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తో కలిపి 176 హామీలు ఇచ్చారు వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. వృద్ధాప్య పింఛను, ఉచిత గ్యాస్ పథకం తప్ప ఏ హామీ అమలకు పూనుకోలేదు ఇది పచ్చి దగాయే కాదు ఘరానా ద్రోహం కూడా. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల హామీలను వెంటనే అమలు చేయాలని ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతారని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఉపాధి హామీ కూలీల జనరల్ బాడీ సమావేశంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ జనరల్ బాడీ సమావేశానికి ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు జగన్నాధం నాగన్న తదితరులు నాయకత్వం వహించారు.

## మైనర్లు వాహనం నడిపినా, ప్రోత్సహించిన ఇక్కట్లు తప్పవు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**వరంగల్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది. ముఖ్యంగా తెలిసి తెలియని వయస్సులోని మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం వున్నందును ఇలాంటి ప్రమాదాల నివాణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడంతో జరుగుతోంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కితే కేసు నమోదు చేసి వాహనం స్వాధీనం చేసుకోవడంతో పాటు వాహనం నడిపినందుకు గాను సదరు మైనర్‌ను కోర్టులో హరజర్‌పర్చి న్యాయమూర్తి అదేశాల మేరకు పరిశీలనగృహానికి పంపబడతారు. అలాగే వాహన యజమానిగాని లేదా మైనర్ తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని, అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనం అందజేయడం కూడా నేరమని వాహనదారులు గమనించాలని ఒక వేళ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు వాహన యజమానికి కూడా జరిమానా విధించ దంబడటంతో పాటు వాహనం స్వాధీనం చేసుకోబడుతుందని వివరించారు. ముఖ్యంగా మైనర్లు వాహనం నడుపుతూ ఏద్కెన ప్రమాదం జరిగి మరణం సంభవిస్తే మోటార్ వాహన చట్టం అనుసరించి వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా 25వేల రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని పట్టుబడిన మైనర్లకు 25 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ అర్హత కోల్పోతాడని పట్టుబడిన వాహనం రిజిస్ట్రేషన్ ఒక సంవత్సర కాలం రద్దు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమినరేట్ పరిధిలో గత జనవరి మాసం నుండి ఇప్పటి వరకు 63 మంది మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన సంఘటనల్లో మొత్తం 35278 కేసులు నమోదు చేసి 12552 వాహనాలు స్వాధీనం చేసుకొవడం చేసుకోవడంతో పాటు వాహనం అందజేసిన వాహన యజమానులకు 16లక్షల 47 వేల రూపాయల జరిమాన విధించడం జరిగిందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఇకన్కెనా తల్లిదండ్రులు వాహన యజమానులు మైనర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలను అందజేసే చిక్కుల్లో పడవద్దని పోలీస్ కమిషనర్ సూచించారు.

## వారసత్వ సంరక్షణ అందరి భాధ్యత

### ప్రపంచ వారసత్వ దినోత్సవం-25 సందర్భంగా హైదరాబాద్ హెరిటేజ్ వాక్




**చార్మినార్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** వారసత్వ సంరక్షణ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది మన సమాజపు కలసికట్టు బాధ్యతగా భావించాలని డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ మనికొండ వేదకుమార్ సూచించారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం(ఇంటర్నేషనల్ డే ఫర్ మోనుమెంట్స్ అండ్ సైట్స్) సందర్భంగా శుక్రవారం డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పురావస్తు శాఖ(ఏఎస్ఐ) హైదరాబాద్ సర్కిల్, తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ(టీఎస్ టీడీసీ), జేబీఆర్ ఏసీ, ఫోరమ్ ఫర్ ఏ బెటర్ హైదరాబాద్, ఇతర పౌర సంఘాల భాగస్వామ్యంతో హెరిటేజ్ వాక్ వేదకుమార్ అధ్యక్షతన చార్మినార్ వద్ద ప్రారంభించారు. ప్రొఫెసర్ జి.ఎస్.వి.సూర్యనారాయణ మూర్తి, సౌత్ జోన్ రిప్రెసెంటేటివ్, ఐకామోస్ ఇండియా, డా.జి.జయశ్రీ, ప్రాచీన భారత చరిత్ర, పురావస్తు శాఖ, ఉస్మానియా యూనివర్సిటీ, కోటయ్య వింజమూరి, డిప్యూటీ సూపరింటెండెంట్ కెమిస్ట్, ఏఎస్ఐ డా.ఈ.సాయికృష్ణ, అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్, ఏఎస్ఐ, జె.రాజేశ్వరి, కన్సర్వేషనిస్ట్, ఏఎస్ఐ, సాయి రామ్, సుధాకర్, కార్యనిర్వాహకులు, తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎస్.ప్రభాకర్, డీటీఓ, పర్యాటక శాఖ, డి.శ్రీనివాస్, హెరిటేజ్ వాక్ ఇన్‌చార్జ్, డి.శ్యాం సుందర్ రావు, స్థపతి, డా.ద్యావనపల్లి సత్యనారాయణ, క్యురేటర్, తెలంగాణ గిరిజన మ్యూజియం, పి.వీరమల్లు, అధ్యక్షుడు, బౌద్ధ తత్వ ఫౌండేషన్, సిటీ కాలేజ్, జేబీఏఆర్ సీ, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్, ఎస్ఆర్డీపి, వాసవి స్కూల్, వైష్ణవి ఆర్కిటెక్చర్ కాలేజ్ విద్యార్థులు, పౌర సంఘాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఉపవాస ప్రార్థనలు దేవునితో సహవాసం

### గోకవరం ప్యారిస్ పాస్టర్ రెవరెండ్ వార జాషువా





**గోకవరం, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ఉపవాస ప్రార్థనలు దేవునితో సహవాసం అని సెయింట్ జాన్ లూథరన్ చర్చ్ గోకవరం ప్యారిస్ పాస్టర్ రెవరెండ్ వార జాషువా అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచం మానవాళికి అనుచర నియమని, క్షమాపణ, ఏసుక్రీస్తు తన రక్తం చిందించి బలియాగం అయ్యారని, పాప క్షమాపణ పొందటం అంటే మారుమనస్సు పొందటమే అని అన్నారు. శుభ శుక్రవారం( గుడ్ ఫ్రైడే) ను పరిష్కరించుకుని దేవాలయంలో ఉదయం పదిన్నర నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉపవాస ప్రార్థనలు జరిగాయి. ఈ 40 రోజు లు క్రైస్తవ సహోదరీ సహోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిష్టగా ఉపవాస ప్రార్థనలతో దేవదేవుని స్తుతించి ఆరాధించారు.


## విశాఖ కేజీహెచ్ లో మంత్రి తనిఖీలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** విశాఖ కేజీహెచ్ లో జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలోనే అన్ని విభాగాలు పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యం సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పలు రికార్డులు పరిశీలించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కేజీహెచ్ లో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

## వరి, మిర్చి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి


### బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యుడు పల్ల బుచ్చయ్య



**ఏటూరునాగారం, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు పల్ల బుచ్చయ్య హాజరై మాట్లాడుతూ అకాల వర్షాలు వడగండ్ల వానల వల్ల ములుగు జిల్లాలో అన్ని గ్రామాల్లో వరి మిర్చి రైతులు నష్టపోయినారని అధికారులు సమగ్ర సర్వే చేసి నష్టపోయిన రైతులకు వరి పొలానికి ఎకరానికి ముప్పై, మిర్చికి ఎకరాకు యాభై వేల చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బుచ్చయ్య డిమాండ్ చేశారు. అంతేకాకుండా ములుగు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా పని చేస్తున్న సీతక్క రైతుల పక్షాన నిలబడి నష్టపరిహారం రైతులకు అందించాలని, మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని మంత్రి సీతక్క ఈ విషయంపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి. జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు, ఏటూరు నాగారం మాజీ ఎంపీటీసీ. ఎర్రల ఎల్లయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

### ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ



**ములుగు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** జిల్లాలోని జర్నలిస్టులకు ఇంటి స్థాలాలు, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ ఐజేయూ,టి యుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో భూ భారతి కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రెవెన్యూ శాఖ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ లకు ములుగు జిల్లా జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన మంత్రులు ఈ నెల చివరి వారంలో ఇంటి స్థలాలు. ఇండ్లు మంజూరు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా సేవలు అందించడంలో జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తునారంటూ,నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజల సమస్యలు పరిష్కర%శీ% కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేస్తూ జర్నలిస్టులను ఆయా శాఖల మంత్రులు అభినందించారు. ఈ కార్య క్రమంలో ఐజేయు ములుగు జిల్లా అధ్యక్షులు షఫీ, జిల్లా ఉపాధ్యక్షులు బేతి సతీష్, ఏటూరు నాగారం మండల అధ్యక్షులు అఫ్జల్ పాషా, గంపల శివకుమార్, సురేష్, మధుసూదన్, శ్రీనివాస్, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే



**తిరుపతి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం తన కార్యాలయంలో లబ్దిదారులకు అందించారు. తొమ్మిదవ డివిజన్ కు చెందిన సంజయ్ గాంధీ కాలనీ కి చెందిన జె.మునీంద్రా కు ఆస్పత్రి ఖర్చుల కింద నలభై ఎనిమిది వేల మూడు వందలా ముప్పయ్ మూడు రూపాయలను ఆయన అందించారు. అలాగే జీవకోనలోని రాజీవ్ నగర్ కు చెందిన ఎం.ఆదెమ్మకు రెండు లక్షల 21వేల 260 రూపాయలు ఎమ్మెల్యే అందించారు. అనారోగ్యంతో చికిత్స పొందిన పేదలకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు సిఎంఆర్ ఎఫ్ కింద ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, జీవకోన సుధాకర్, శిరీషా, బాబ్జీ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బత్తనపల్లిలో శ్రీరామ ఆలయ విగ్రహ ప్రతిష్ట



**పలమనేరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** గంగవరం మండలం చౌడిరెడ్డిపల్లి పంచాయతీలోని బత్తనపల్లెలో జరిగిన శ్రీరామ ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొని స్వామివార్లను వేడుకున్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గంగవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేతో పాటు నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం తెలియజేసి పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

## చైతన్య భారతి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**ఉప్పల్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** చైతన్య భారతి హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగినది. ఈ గ్రాడ్యుయేషన్ డే కి ముఖ్య అతిథులుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి హాజరయ్యారు. ప్రీ ప్రైమరీ స్కూల్ పిల్లలు, యూకేజీ పిల్లలకు, ఫిఫ్త్ క్లాస్ అయిపోయిన విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే చేయడం జరిగినది. అదేవిధంగా పాఠశాలల్లోని వివిధ కేటగిరీలలో గెలుపొందిన విద్యార్థులందరికీ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ గాయత్రి, పాఠశాల ఇంచార్జ్ షారుణ్ అగర్వాల్, పాఠశాల ఉపాధ్యాయులు, కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీసస్ మహా త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే



**బెల్లంకొండ, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మండల వ్యాప్తంగా గ్రామాలలో గుడ్ ఫ్రైడే ఆరాధనలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. చంద్రాజుపాలెం గ్రామంలో ఆంధ్ర అవిజికల్ లూథరన్ చర్చ్ ఫాదర్ కె.వి.రావు మాట్లాడుతూ ఏసుప్రభు వారి శ్రమ అనుభవ మరణమును శుభ శుక్రవారం మహా శుక్రవారం గా క్రైస్తవ సంఘాలలో పండుగ జరుపుకుంటారు. క్రీస్తు ప్రభువు వారి ఇచ్చిన రక్షణ భాగ్యమునకు సర్వ మానవాళి అర్హులే ఆయన ప్రేమ త్యాగానికి నిదర్శనమైన సిలువ మరణం స్మరించుకోను క్రైస్తవ విశ్వాసులు ఉపవాసన ప్రార్థనలు నేటితో ముగించుకున్నారు. సర్వమానవాళి శుభ్రతమైన ఆశీస్సులు క్రీస్తు ప్రభువు వారు సమృద్ధిగా దయచేను సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలర్పించారు. ఏసుక్రీస్తు పొరుగు వారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తా ను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారని ఆయనే జీజస్ క్రైస్తవ మత విశ్వాస ప్రకారం ఏసుక్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డారు ఏసుక్రీస్తు మరణిస్తే శుభశుక్రవారం అని లేదా గుడ్ ఫ్రైడే అని పిలుస్తారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ ఆదివారం మన అందరి అభిమాన నాయకుడు టిడిపి అధినేత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా జగ్గంపేటలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున రాజమండ్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ బ్లడ్ బ్యాంకుకు నియోజకవర్గంలోని యువత అంతా వచ్చి రక్తం దానం చేసి మన అభిమానాన్ని చాటుకుందామని రక్తదానం వల్ల మరొకరికి ప్రాణదానం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు, వీరం రెడ్డి కాశీబాబు, కందుల చిట్టిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, ఉంగరాల రాము, పైడిపాల సూరిబాబు, నీలం శ్రీను, దేవరపల్లి మూర్తి, పాలకుర్తి ఆదినారాయణ, రేఖ బుల్లి రాజు, పాఠం శెట్టి రవి, గుడాల రాంబాబు, భూపతిపాలెం చైర్మన్ గల్లా రాము, గుండా శివప్రసాద్, గునిపే భరత్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 నుండి గంగాలమ్మ జాతర

### ఎమ్మెల్యే జ్యోతులను ఆహ్వానించిన ఆలయ కమిటీ



**గోకవరం, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** గోకవరం మండలం గోకవరం గ్రామ దేవత శ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఏప్రిల్ 20 వ తేది నుండి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి ఈ జాతర మహోత్సవాలకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించిన శ్రీ గంగాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు నాగులకొండ శివరాం, ఏనుగు శ్రీనివాసరావు, చిటికెల పాండు సంగుల చక్కెర రావు, ఎలుగుబంటి చంటిబాబు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకవరం శ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని మొదటి రోజు జాతర, రెండో రోజు గరగల నృత్యం, మూడో రోజు ఆఖరి రోజు ఉదయం నుండి కోలాటం నిర్వహిస్తామని అనంతరం ఉదయం 11 గంటల నుండి ఎమ్మెల్యే గారి ఆశీస్సులతో ప్రజల సహకారంతో గొప్ప మహా అన్నదానం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జ్యోతుల నెహ్రూని, జ్యోతుల నవీన్ ని ఆహ్వానించేందుకు విచ్చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, గోకవరం మండలం టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, సీనియా టిడిపి నాయకులు జంపన సీతారామచంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ-వేస్ట్ ను ట్రిపుల్ ఆర్ సెంటర్ లో అందించండి

### మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** నగరంలో ప్రతి ఇంటి వద్ద, దుకాణాల వద్ద ఉత్పత్తి అయిన ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వస్తువులు) ను రాయల్ నగర్ నందు ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ సెంటర్ నందు ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ప్రతి మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ తెలిపారు. ఈ నెల ఈ-వేస్ట్ నిర్వహణ, సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ-వేస్ట్ సేకరణ నగరంలోని న్యూ బాలాజి కాలని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఆర్ సెంటర్ వద్ద వద్ద ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు సేకరిస్తామని తెలిపారు. ఎలక్ట్రికల్ వస్తువులు అయిన కంప్యూటర్లు, బ్యాటరీలు, సెల్లులు, ఎలక్ట్రికల్ ఫోన్ తదితర వస్తువులు అన్ని ఆర్ఆర్ఆర్ సెంటర్ వద్ద ఇవ్వ వచ్చునని అన్నారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు పాత మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ - వేస్ట్ అంటే ఏంటి, ఏ ఏ వస్తువులు ఉంటాయి, వాటి సేకరణ, నిర్వహణపై శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద అవగాహన కల్పిస్తామని అన్నారు. నగరంలో సేకరించిన ఈ వ్యర్థాలను బెంగళూరు పంపి వందశాతం నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో ప్రజలు, విద్యార్థులు, దుకాణ దారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బిసి ఫెడరేషన్ మండల అధ్యక్షులుగా పల్లెమోని



### నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు

**పెబ్బేరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** బీసీ ఫెడరేషన్ పెబ్బేరు మండల అధ్యక్షులుగా పల్లెమోని మన్యం ఎన్నిక చేసినట్టు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ శుక్రవారం నియామక పత్రం జారీ చేశారు. బీసీ ఫెడరేషన్ పెబ్బేరు మండలం నూతన అధ్యక్షులు మన్నెం మాట్లాడుతూ పెబ్బేరు మండలంలో గ్రామ గ్రామంలో కమిటీలు వేసి బిసి ఫెడరేషన్ బలోపేతం చేసి బీసీ ఉద్యమాన్ని నిర్మించి 42 శాతం రిజర్వేషన్ సాధిస్తామని అన్నారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కావాలంటే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్ ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం జీవో తీసినంత మాత్రాన చట్టబద్ధత ఉండదు మళ్ళీ కోర్టుకు పోయే అవకాశాలుంటాయి,కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని ఆర్డినెన్స్ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చాలని చెన్న రాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడి భగవంతు గౌడ్,రాష్ట్ర కార్యదర్శులు కే.వెంకటేశ్వర్లు, రామన్ గౌడ్,ఎస్సీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్,మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఖదీర్ భాష,నూతన పెబ్బేరు మండలం కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గుప్తా



**ఆలేరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** స్థానిక ఆర్యవైశ్య భవనం వద్ద ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి వీరేశం గుప్తా అధ్యక్షతన ఆర్యవైశ్య సంఘం పట్టణ సమావేశం నిర్వహించడం జరిగింది ఇందులో ఆర్యవైశ్య సంఘం ఆలేరు పట్టణ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా సముద్రాల శ్రీనివాస్ గుప్తాను శాలువాతో సన్మానించిన ఆర్యవైశ్య సంఘం కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సముద్రాల శ్రీనివాస్ గుప్తను సన్మానం చేసి సన్మానించారు, శ్రీనివాస్ గుర్తో మాట్లాడుతున్న నియమకం పట్ల ఆర్యవైశ్య సంఘానికి నేను నా సహకారం ఎల్లవేళలా ఉంటుంది ప్రభుత్వాన్ని కూడా మన ఆర్యవైశ్య సంఘం సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల నెరవేస్తానని సముద్రాల శ్రీనివాస్ గుప్త అధ్యక్షుడు అన్నారు. పూల ఐడియా ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ సముద్రాల రవి కోశాధికారి సముద్రాల శీను బిల్వార్ సహకార దర్శి తోట ప్రశాంత్ పొద్దుటూరి కుమార్ వీఆర్వో చౌలెట్ నాగేశ్వర్ కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరు మల్లికార్జున్ నాగబండి నాగేందర్ పడకంటి సందీప్ మురారిశెట్టి వెంకటేష్ మురారి శెట్టి అశోక్ పొద్దుటూరు మల్లేశం ముఖ్య సలహాదారులుగా పసుమనూరు వీరేశం సముద్రాల సత్యం సిహెచ్ ప్రకాష్ తాటికొండ ఉపేందర్ గంప కృష్ణ సముద్రాల శ్రీధర్ అయితే వెంకటేష్ నాగబండి జగదీష్ గుండె అంజయ్య ఎన్నుకోవడం జరిగింది.



ఆరణి శివ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శివ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రుయా ఆస్పత్రి వద్ద జనసేన పార్టీ నాయకులు పేదలకు అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ నరసింహాచ్చారి, రాజా రెడ్డి, హెచ్ డి ఎస్ సభ్యులు లక్ష్మీపతి రాయల్, అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి, హేమకుమార్, కొండా రాజమోహన్, సుమన్, ఆముదాల వెంకటేష్, బాలిశెట్టి కిషోర్, జీవకోన సుధా తదితరులు పాల్గొన్నారు.

*-తిరుపతి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):*

## గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం



**అమరావతి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** అమరావతి మండలం లేమల్లె గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాస్టర్లు ఎమ్మెల్యేకు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే పవిత్ర దినం ప్రభువైన యేసు క్రీస్తు చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తుందన్న క్రీస్తు పంచిన ప్రేమ, త్యాగం, క్షమాశీలతను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నరు. ఈ గుడ్ ఫ్రైడే రోజున మనం ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ, సమాజంలో మానవతా విలువలు బలపడేలా కృషి చేయాలని ఆకాంక్షించిన గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితంలో ఏసుక్రీస్తు శాంతి, సమాధానాన్ని నింపాలని కోరారు.

## గన్నేరువరం సిపిఐ నూతన కార్యవర్గం ఎన్నిక



**గన్నేరువరం, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కూన మల్లయ్య అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథి గా సిపిఐ మండల కార్యదర్శి కాంతలా అంజి రెడ్డి హాజరు అయ్యారు. సిపిఐ గ్రామశాఖ ను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యదర్శి గా బోయిని మల్లయ్య, సహాయ కార్యదర్శిలుగా బొమ్మకంటి ఆంజనేయులు, కూన మల్లయ్య, కోశా ధికారిగా పబ్బతి సాగర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి సాధనందం, నృత కొమురయ్య,జాలి గోపయ్యను ఎన్నుకోవడం జరిగింది. పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎర్ర జెండా ను ఎగురు వేయాలని పిలుపు నీచ్చారు. అనేక పోరాటలు చేసిన ఘనత ఎర్ర జెండా అని అన్నారు. రాబోయే కాలంలో పోరాటాలకు సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, కార్యకర్తలు కళ్లెం రవి, గూడూరి రాజయ్య, కడమంచి వెంకటేశం, బొమ్మకంటి మల్లేశం, బొమ్మకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి షెకీనా చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు

### క్రీస్తు చూపిన ప్రేమ మార్గంలో నడుచుకుందాం

### పాస్టర్ ఆరుల్ అరుసు



**తిరుపతి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** తిరుపతి షెకీనా చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు సీనియర్ పాస్టర్ అరుల్ ఆరుసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ గుడ్ ఫ్రైడే సందర్భంగా అందరి పట్ల క్రీస్తు చూపిన ప్రేమ, క్షమాపణ, కనికరము, దయా, జాలి మహోన్నతమైనదని, మనుషులందరిలో క్రీస్తు చూపిన ప్రేమ మార్గములో నడుచుకుందాం అని సీనియర్ పాస్టర్ ఆరుల్ అరుసు అన్నారు. తిరుపతి కె బి లేఔట్ లోని షెకీనా చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్దన సీనియర్ పాస్టర్. అరుల్ అరసు, పాస్టర్ జోయల్ ఆధ్వర్యంలో జరిగిన గుడ్ ఫ్రైడే ప్రార్దనలు ఘనముగా జరిగింది. మానవాళి పాప విమోచన కోసం కల్వరి సిలువలో ప్రాణ త్యాగం చేసిన యేసుక్రీస్తును స్మరించుకుంటు, క్రీస్తు సిలువలో పలికిన అమూల్యమైన ఏడు మాటలను ఏడుగురు వ్యక్తులు ప్రసంగించారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమాపణ, కనికరము, దయా, జాలి మహోనతమైనదని, మనుషులందరిలో క్రీస్తు చూపిన ప్రేమ మార్గములో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టోఫర్ సామ్యూల్, జెర్మియా, మోషే, సుసన్, హిప్సిబా, జెస్సీ, దెబోరా పాల్గొని సిలువలో పలికిన ఏడు మాటలు గుర్చి బోధించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు.

## రామకృష్ణ మృతికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే బీర్ల



**గుండాల, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** గుండాల మండలం మండల కేంద్రంలోని బండ కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు గంగాపురం రామకృష్ణ ట్రాక్టర్ పై నుండి ప్రమాదవశాత్తు కింద పడటంతో అక్కడికక్కడే మృతిచెందగా శుక్రవారం జనగాం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో అతని మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. గంగాపురం రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు, వారి వెంట డిసిసి అధ్యక్షులు అండ్ ఎం సంజీవరెడ్డి గుండాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా మారుతున్న ప్లెక్సీలు

### “గాలి దుమారాలతో తెగిపడుతున్న ప్లెక్సీలు

### కార్పొరేషన్ ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదాలు




**మేడిపల్లి, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** వివిధ రాజకీయ పార్టీలు వారి అధినాయకుల పుట్టినరోజులు, వివిధ పండుగల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ కార్పొరేషన్ పరిధిలో కాలనీలలో, వివిధ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు గత కొద్ది రోజులుగా వీస్తున్న గాలి దుమారాలకు తెగిపోయి ప్రజలకు, తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ చిన్న పిల్లలకు, వాహనదారులకు, ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. మున్సిపల్ అధికారులు కార్పొరేషన్ ప్రజల భద్రతపై ప్రత్యేక చొరవ తీసుకొని కార్పొరేషన్ పరిధిలో సంవత్సరాల తరబడి వివిధ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను తొలగించి, ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని మన సంతోషాలు ఇతరులకు ప్రాణ సంకటాలుగా మారకూడదని తుంగతుర్తి రవి కోరుకుంటున్నారు. అదేవిధంగా ఫ్లెక్సీల ఏర్పాట్లపై కఠిన నిబంధనలు అమలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ కు తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా జలగం జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట జలగం యువసేన బాధ్యతలు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక అమ్మ సేవా సదనంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు,బీజేపీ రాష్ట్ర నాయకులు జలగం వెంకటరావు పుట్టినరోజు సంబరాలు ఘనంగా నిర్వహించారు. జలగం వెంకట్రావు పుట్టినరోజుని పురస్కరించుకొని పట్టణంలోని అమ్మ సేవాసదనంలో వృద్ధులకు పండ్లు స్వీట్లు పంచారు అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జలగం యువసేన అశ్వరావుపేట బాధ్యులు చిక్కం గోపాలకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జలగం కుటుంబం సేవలు అనిర్వచనీయమైనవి అని పేర్కొన్నారు.తరం తరం జలగం సేవలు నిరంతరం అని జలగం సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో జలగం యువసేన బాధ్యులు చిక్కం గోపాలకృష్ణ, కోటగిరి మోహన్ రావు, ఫకీర్, నాయుడు శ్రీను,మూర్తి, రాజు, సాత్విక్, భార్గవ్ అశ్వారావుపేట మండల బీజేపీ నాయకులు మెట్ట వెంకటేష్, ఎస్వీటి కొండ,రాయుడు ఆంజనేయులు,పమిడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

### సిపిఎం జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్




**ఆలేరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని స్థానిక మసీదు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ పూలమాలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఇక్బాల్, ఆలేరు మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అజ్మీత్తులు మాట్లాడుతూ చట్టం చేసే ముందు సంబంధిత వర్గాలతో గాని మైనార్టీలలోని మేధాయి వర్గంతో గాని సమాజంలో ఉన్న ఇతర మైదాలతో గానీ ఎలాంటి చర్చలు చేయకుండా ఏకపక్షంగా 2025 వక్ఫ్ సవర్ణ చట్టం తీసుకు వచ్చిందని చట్ట మైనార్టీలపై కక్ష సాధించేందుకు వారిని ఆర్థికంగా అనుకోకెందుకు తీసుకువచ్చిన చట్టమని చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 దేశంలోని ప్రతి మతానికి జాతికి తమకు సంబంధించిన ధర్మాన్ని కార్యక్రమం నిర్వహించుకునేందుకు ట్రస్టును ఏర్పాటు చేసుకోవడం ఆర్థికపరమైన అయినటువంటి నిర్వహణ చేసుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి నయన్ ఎండి ఖలీల్ ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# తరుగు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

### ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



**కరీంనగర్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ పేరిట కోతలు విధించకుండా కొనుగోళ్లు చేపడతామని మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, మానకొండూర్, రంగపేట, పచ్చునూరు, వెల్ది, వేగురుపెల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇక నుంచి తాలు,తేమ,తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదని ఆయన చెప్పారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నదన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండల తహశీల్దార్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, పి.కనుకయ్య, శ్రీనివాస్ రావు, ఎం నాగిరెడ్డి, బి.మల్లయ్య గౌడ్, ఎన్.బాబురావు, దాసరి శంకర్, వాల అంజుత్ రావు, బోళ్ల మురళీధర్, సాయిరి దేవయ్య, మాద తిరుపతి రెడ్డి, కనుకం అశోక్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి కోంద్ర సురేష్,రొంటాల లక్ష్మారెడ్డి, శ్రీధర్,సుధగోని తిరుపతి గౌడ్, ఇర్ఫాన్, మడపు ప్రేమ్ కుమార్, కనుకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభకు భారీగా తరలి రావాలి

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని భారత రాష్ట్రసమితి 25వ వసంత వేడుకలు జయప్రదం కై ఆలేరు పట్టణ కేంద్రంలోని దంతూరి సోమిరెడ్డి గార్డెన్స్ లో. కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ. తొలి దశ ఉద్యమకారుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేశారు ఫలాలను, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు కాళేశ్వరం రిజర్వాయర్ తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు ఫౌండేషన్ చైర్మన్ కల్లూరి రామచంద్రారెడ్డి, ఆలేరు మున్సిపల్ మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం గౌడ్ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పర్ శంకరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొరిగాడు అశోక్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రచ్చ రావ నరసయ్య పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేశం గౌడ్ కొలనుపాక,ఆలేరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేశం ఆలేరు ఆలేరు పిఎసిఎస్ డైరెక్టర్ కూళ సిద్ధులు జిల్లా ఆర్యవైశ్య సంఘం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సరాఫ్ సంతోష్ కుమార్ గుప్తా,ఆలేరు మాజీ ఏఎంసీ డైరెక్టర్ కుండ సంపత్ ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జూకంటి అనిల్ జనగాం వెంకట్ పాపిరెడ్డి కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు భూ పెల్లి కేశవులు సారాజిపేట మాజీ ఉపసర్పంచ్ కాంతీ మహేందర్, టంగుటూరు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, భూ పెల్లి కేశవులు,ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు ఆరే పాండు గౌడు మామిడాల భాను మాజీ పాల సంఘం చైర్మన్ దార సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాక.. బ్రిడ్జి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల



**ఆలేరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని కొలనుపాక గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఆలేరు నుండి కోలను పాక గ్రామానికి వెళుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించారు. కొలనుపాక నుండి జైన్ మందిరం వరకు రోడ్డు విస్తరణ సెంట్రల్ రైటింగ్ పనులను పద్యం కోట్ల పనులతో చేపట్టి ప్రారంభించన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కొలనుపాక బ్రిడ్జి గత 40 సంవత్సరాల కాలంలో శిథిలావస్థకు గురైంది. గురైన కావున ఇటు ఉమ్మడి సిద్దిపేట, వరంగల్, యాదాద్రి జిల్లా నుండి వచ్చే ప్రజలకు ఇబ్బందులుగా ఐతున్నాయి వర్షాకాలంలో కూడా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ప్రతి వర్షాకాలంలో ప్రతి సంవత్సరంలో ప్రజలు వ్యవసాయ రైతులు గీతా కార్మికులు వలస వెళ్లే కూలీలు ప్రయాణికులు ఉమ్మడి జిల్లాలకు వెళ్లే ప్రయాణికులకు బ్రిడ్జి పైన ప్రమాదాలకు గురవుతున్నారని ఎమ్మెల్యే ఐలయ్య అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జి నిర్మాణానికి నాలుగు కోట్ల 50 లక్షలు పనులను తీసుకువచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేస్తామని బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి,ఆలేరు మాజీ, ఎంపీపీ గంధ మల్ల అశోక్ మాజీ జెడ్పిటిసి మూటకొండూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి,కోలను పాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం విజయేందర్ రెడ్డి, ఆలేరు ఏఎంసీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోన్ రోజు వెంకటేశ్వర్రావు మాజీ జెడ్పీటీసీ నీలం పద్మ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎ ఎజాజ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంతి గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి నాయకులు వల్లపు ఉప్పలయ్య గాజుల దశరథ కిసాన్ సేల్ కార్యదర్శి యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ గంధ మల్ల నవీన్ కాసుల భాస్కర్, రాజు యాదవ్, ప్రకాష్ గౌడుతదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ సి ఐ గా సంజీవ్




**కరీంనగర్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు పోలీస్ స్టేషన్ సిఐని బదిలీ చేస్తూ మల్టీ జోన్ వన్ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. నూతన సిఐగా వరంగల్ సిబిఎస్ లో పనిచేస్తున్న సంజీవ్ ను మానకొండూరు సిఐగా నియమించారు. మాన కొండూర్ స్టేషన్ సీఐగా పని చేసిన లక్ష్మీనారాయణ ను ఐజి కార్యాలయంలో రిపోర్టు చేయాలని, ఉత్తర్వులు జారీ చేశారు.

# అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి



### రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** నియోజక వర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు,వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతి పైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షింస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వాహనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు.ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు.వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు.ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హెంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ,వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు,జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంద్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన ధార్మిక సలహాదారు ఆర్. గోవింద్ హరిని ఎండోమెంట్స్ కమీషనర్ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించి, రాష్ట్రంలో ఉన్న దేవాలయాల స్థితిగతులు, ఆచార వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత ప్రసాద పథకం అమలు తీరు తెన్నులను వారితో చర్చించారు. సరైన వ్యక్తికి సరైన సమయంలో ప్రభుత్వంలో ధార్మిక స్థానం కలగటం ఆనందించదగ్గ విషయం అని ప్రభాకర్ పేర్కొన్నారు.

– హైదరాబాద్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి

- తెలంగాణ స్పౌజ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వివేక్
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని సన్మానించిన స్పౌజ్ ఫోరం

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** దశల వారీగా ఖాళీల మేరకు స్పౌజ్ బదిలీలు చేపడుత న్నందుకు ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర స్పౌజ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వివేక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసి సన్మానించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ జీవో 317ద్వారా 2022లో వేరువేరు జిల్లాలకు బదిలీ అయ్యారు. గడిచిన మూడేళ్లుగా భర్త ఒక జిల్లాలో భార్య ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తున్నా రన్నారు. జీవో 245 ద్వారా విడిపోయిన ఈ కుటుంబాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కలిపిందన్నారు. విడిపోయిన కుటుంబాలను కలిపినందుకు బదిలీల పొందిన కుటుంబాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విడిపోయిన దంపతులను ఒకే జిల్లాకు బదిలీ చేస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉపాధ్యాయ దంపతులను కలిపారన్నారు. మొదటి దశలో 834 రెండవ దశలో 166 మంది ఈ బదిలీల ద్వారా లబ్ధి పొందారని, బదిలీ పొందిన ఉపాధ్యాయ కుటుంబాలలో మూడేళ్లుగా కరువైన ఆనందం ఒక్కసారిగా వెళ్ళు విరిసిందన్నారు. మిగిలిపోయిన వారు కేవలం 250 మంది(సెంట్రల్, ఇంటర్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్ స్పౌజ్, ఉమ్మడి జిల్లాల లోని పండిట్, ఎస్‌ఏ, వ్యాయామ ఉపాధ్యాయులు ఆంధ్రకు వెళ్లే స్పౌజ్ వారు 40 మంది ఉన్నారని, వారికి కూడా ప్రభుత్వం సహృదయంతో న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి గడ్డం కృష్ణ, ఉపాధ్యక్షురాలు త్రివేణి గౌడ్, సహ కార్యదర్శి ఎన్.వి.చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు : కేసిఆర్



**వరంగల్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరుగనున్న పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం అనుసరించాల్సిన వ్యూహాలు కార్యాచరణకు సంబం ధించిన తగిన సూచనలు చేస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి ఒడితెల సతీష్ కుమార్ పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్పర్సన్ రజినీ సాయిచంద్ నవీనాచారి పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే ఆశన్న జీవన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న హిజ్రాలపై కేసులు నమోదు



**బాలాపూర్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** మంద మల్లమ్మ క్రాస్ రోడ్, ఆర్‌సీఐ రోడ్లపై రాత్రివేళల్లో అసభ్యకర దుస్తులు ధరించి, వికృత చేష్టలు చేస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, రోడ్డుపై వెళ్లే వారికి అసౌకర్యం కలిగిస్తున్న ఏడుగురు ట్రాన్స్ జండర్లను మీర్పేట్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా సీఐ నాగరాజు తెలిపారు. ఈ మేరకు ప్రజలనుండి అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రాత్రి స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజల సమస్యలు తీర్చలేని అసమర్థుడు జగ్గారెడ్డి

- జగ్గారెడ్డికి రాజకీయ బిక్ష పెట్టిన బిజెపి
- పబ్లిసిటీ స్టంట్స్ మానుకోవాలని సూచన
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్ రావు



**సంగారెడ్డి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** దేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల నాటకాలను దేశ రాష్ట్ర ప్రజలు గమనిస్తూన్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్ రావ్ అన్నారు. టి పిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది బిజెపి పార్టీ అని గుర్తు చేశారు. పూటకో పార్టీ మారే జగ్గారెడ్డి నియోజకవర్గంలో చేసింది ఏమి లేదని పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం ప్రజల సమస్యలు పట్టించు కోని అసమర్ధుడు జగ్గారెడ్డి బిజెపి విమర్శలు చేయటం సిగ్గు చేటని అన్నారు.పబ్లిసిటీ కోసం అసత్యాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.డా. బి ఆర్ అంబేద్కర్ ఎన్నో సార్లు కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం అవమానం చేసిందని అన్నారు. నేడు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నావని తెలిపారు.నేడు బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై దాడులు జరుగుతున్నా జగ్గా రెడ్డి మాట్లాడటం లేదని హి%శీ%దువులంటే అంత చులకన ఎందుకని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలో అందరు సమానులే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి పట్టిన శని తెలిపారు. నేడు దేశం కాంగ్రెస్ పార్టీ ఉనికి కొల్పియి%శీ%దని, బిజెపి పెరుగుతున్న అదరణ చూడలేకె కాంగ్రెస్ బిజెపి పై విమర్శలు చేస్తుందని పేర్కొన్నారు. హిందువులు గర్జిస్తే కాంగ్రెస్ కాలగర్భంలో కలసి పోవడం తధ్యమని అన్నారు.నెహ్రు ఆస్తులు దేశం కోసం సంతర్పణ చేశారని తెలుపటం పట్ల విచారం వ్యక్తపరిచారు. సోయి తప్పిన మాటలు మానుకోవాలని హెచ్చరించారు.76 ఏండ్ల క్రితం స్వతంత్ర భారత దేశంలో కాంగ్రెస్ దోచుకున్న స%శీ%పద, దేశ ప్రజలకు పంచిది ఎంతో ప్రజలకు తెలుపాలన్నారు. ఇక నైనా మతి భ్రమించున మాటలు జగ్గా రెడ్డి మానుకోవాలని హితువు పలికారు.మోదీ, అమిత్ షా విమర్శించే స్థాయి జగ్గారెడ్డీకి లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని సూచించారు.

## హిందూ ధర్మాన్ని భ్రష్టు పట్టించాలని భూమన కుట్రలు

- శ్రీవారి ప్రతిష్టను దిగజారిస్తే సహించేది లేదు
- క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్
- టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ సెక్యులరిజాన్ని ప్రోత్సహి స్తుందని దానికి నిదర్శనం కుటమి ప్రభుత్వం పాస్టర్ సోదరు లందరినీ గౌరవిస్తూ నెలకి ఐదు వేల రూపాయలు గౌరవ వేతనం విడుదల చేయడం జరిగిందని నిర్ణయం తీసుకున్న మూడు నెలల్లోనే ఈ కార్యక్రమాన్ని అమలులో పెట్టడం కుటమి ప్రభుత్వ విజయవని అన్నారు. ముఖ్యంగా మాజీ టీటీడీ చైర్మన్ వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల గోశాలపై చేస్తున్న అసత్య ప్రసారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసి హిందూ ధర్మాన్ని భ్రష్టు పట్టించడానికి అసత్య ఆరోపణ చేస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కు మూడు గోశాలలు ఉన్నాయని ఒకటి తిరుమలలోనూ, రెండోది పలమనేరులోను మూడవది తమ్మయ్య పాలెం లోను ఉన్నాయని 1956 లో టిటిడి గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి నెలకు 12 గోవులు ఈ మూడు గోశాలలో చని పోతున్నాయని నెలకు 15 గోవులు గోశాలలో పుట్టటం, దానం ఇవ్వడం ద్వారా వస్తున్నాయని గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఇదే జరుగుతుందని ఆయన తెలియజేశారు. వచ్చే బోర్డు మీటింగ్ అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జాస్తి వసంత్, బోదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, గండే కాశీ విశ్వనాథ్, సాంబతుల చంద్రశేఖర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చతిస్గడ్ లో ఎదురు కాల్పులు

### తప్పించుకున్న పలువురు మావోయిస్టులు

### సుకుమా జిల్లాలో లొంగిపోయిన 33 మంది మావోలు





**చింతూరు, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** చతిస్గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో గల కొక మెట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గల, కసోడ్–కుమురాడి అడవుల్లో భద్రత దళాలకు, మావోయిస్టులకు జరిగిన ఎన్కౌంటర్లో భద్రతా దళాలు పెద్ద విజయాన్ని సాధించాయి. వివరాలులోకి వెళితే నాలుగు రోజులు క్రితం డిఆర్జి, 41 ఐటీబిపి బెటాలియన్ సంయుక్త బృందం ఆపరేషన్ కి బయలుదేరింది. శు క్రవారం ఉదయం మావోయిస్టులు ఎదురుపడ్డారు. వెంటనే కాల్పులు జరపడంతో భద్రత దళాలదే పైచేయి అనుకోని మావోయిస్టు పరార య్యారు. ఈ ఎన్కౌంటర్లో పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఎన్కౌంటర్ తర్వాత సెర్చ్ ఆపరేషన్ లో భద్రతా దళాలు ఆప్రాంతాన్ని పరిశీలించగా 6 లక్షల నగదు, 11 లాప్టాప్ లు, 50కిలోల గన్పౌడర్, 20లీటర్ల పెట్రోలు, రెండు ప్రెషర్ కుక్కర్ల బాంబులతో పాటు, పెద్ద మొత్తంలో మందు గుండు సామాగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు, మందులను స్వాధీనం చేసుకున్నారు. ఇది ఇలా ఉండగా చత్తీస్గడ్ రాష్ట్రంలో మావోయిస్టు రహిత రాష్ట్రంగా చేయాలని పూనుకుంది. ఇందుకుగాను ఆయా గ్రామాల్లో ప్రోత్సాహకాలు అందిస్తుంది. సుకుమా జిల్లాలో బడేసట్టి గ్రామంలో 11 మావోయి స్టులతో సహా శుక్రవారం జిల్లా అధికారులు ఎదుట 40 లక్షల రివార్డు కలిగిన ఇద్దరు దంపతులతో సహా 33మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరందరిపై పలు కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## పెన్షన్ కోసం ఎదురుచూపులు



**నారాయణపేట, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని ఏప్రిల్ నెల 18 తేదీ దాటి పోతున్న పెన్షన్ దారులు పెన్షన్ కోసం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర పడిగాపులు కాస్తున్నారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ప్రతి నెల 2 తేదీన చేతికి పెన్షన్ డబ్బులు చేతికి వచ్చేవి. పెన్షన్ పై ఆధారపడి ఉన్న వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నెల రెండవ తేదీ లోగా పెన్షన్ డబ్బులు అందేటట్లు చూడాలని వృద్ధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రాడికల్ సంస్థలో పనిచేసిన నాస్తికుడు భూమన

- భూమన్న ఆరోపణలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నది
- వైసీపీ పాలనలో దేవతలకు, ఆలయాలకు రక్షణ కరువు
- పవన్ కళ్యాణ్ కుమారుడిపై రోజా దిగజారుడు మాటలు
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**అహోబిలం, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలపై మాజీ ఎమ్మెల్యే, మాజీ టీ టీ డి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శు క్రవారం అహోబిలం క్షేత్రంలోని మఠంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు. దేవుని మీద నమ్మకం లేని వ్యక్తి, ర్యాడికల్స్ సంస్థల్లో పనిచేస్తూ కొట్లాది మంది ఆరాధ్య దైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని నల్ల రాయి, చెప్పుతో కొడితే ఏ మౌతుందన్న భూమన కరుణాకర్ రెడ్డి కుట్ర రాజకీయాలను టీ టీ డి భక్తులే తిప్పికొట్టాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో రాష్ట్రంలో దేవాలయాలకు, దేవుళ్ళకు, దేవుని భూములకు, దేవుని రథంలకు రక్షణ లేదని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. టీ టీ డి చైర్మన్ గా భూమన పని చేసిన కాలంలో అనేక అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు ముందు భూమన సమాధానం చెప్పాలని ఎంపీ శబరి డిమాండ్ చేశారు. గోశాల గురించి మాజీ మంత్రి ఆర్ కె రోజా తిరుపతిలో చేసిన హడావిడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు చిన్న పిల్లాడు అని చూడకుండా ఆర్ కె రోజా మాట్లాడడం ఆమె దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని, వైసీపీ కొత్త బతుకు జట్కా చిత్రం కోసం నటులను ఎతుక్కున్నట్లు ఉందని, మహిళగా రోజా ఆలా మాట్లాడడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం మాత్రమే పని చేస్తుందని, వైసీపీ ఆరోపణలు పట్టించుకోవాల్చిన అవసరం లేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## దుర్శేడ్ ఆలయంలో అన్నమయ్య వారసుల పూజలు



**కరీంనగర్, రూరల్, ఏప్రిల్ 18 (నిఘా న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి పరమ భక్తులు శ్రీమాన్ తాళ్లపాక అన్నమయ్య 12వ తరం వారసులు శ్రీమాన్ తాళ్లపాక స్వామీజీ సతీ సమేతంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా దురుశెడు డివిజన్లోని శ్రీ వేణుగోపాల స్వామి మరకతలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈశ్వరునికి రుద్రాభిషేకము నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి మహత్యం తెలియజేసి భగవద్గీత ఉపదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి దేవరాజ్ ప్రశాంత్ శర్మ, చిగురాల మధుసూదనాచార్యులు, మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, నందాల తిరుపతి గౌడ్, అరవింద్ గౌడ్, పవన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com